ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 14.08.2026 సమయం: 20.00 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు , అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టం చేశారు.

2. గ్లోబల్ సౌత్ దేశాలలో భారత్ నాయకత్వ పాత్ర పోషిస్తోందని , రాష్ట్రపతి 80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈరోజు దేశ ప్రజలను ఉద్దేశించి చెప్పారు. ప్రతి భారతీయుడి అభివృద్ధి సంక్షేమమే 'వికసిత్ భారత్' నిర్మాణంలోని అసలైన ముఖ్య ఉద్దేశం అన్న విషయాన్ని దేశమంటే మట్టి కాదోయ్ , దేశమంటే మనుషులోయ్ ప్రసిద్ధ గేయం నిర్వచించిందని రాష్ట్రపతి కవి గురజాడ అప్పారావు గారిని ఉటంకిస్తూ అన్నారు.

3. ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట వేదికగా రేపు ఉదయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలకు నాయకత్వం వహిస్తారు.

4. ఈ రోజు విభజన విషాద స్మృతి దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా , రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విభజన సమయాలలో ప్రాణాలు కోల్పోయిన వారికి , అన్యాయాలను ఎదుర్కొని పోరాడిన వారికి నివాళులర్పించారు.

**PRESIDENT - ADDRESS TO NATION:**

ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టం చేశారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ పూర్వ సంధ్యన ఆమె జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు సగటు ప్రపంచ వృద్ధి రేటు కంటే రెట్టింపు కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఆర్థిక అంచనాలు చెబుతున్నాయని పేర్కొన్నారు. 'ఆత్మనిర్భర్ భారత్ అభియాన్' దేశ ఆర్థిక ప్రగతికి, జాతీయ భద్రతకు పునాదులను మరింత బలపరిచిందని, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు కొన్నింటిని నిర్ణీత సమయం కంటే ముందే భారత్ సాధించిందని తెలిపారు. జాతీయ ప్రయోజనాలే విదేశాంగ విధానానికి పునాది అని పేర్కొంటూ, శాంతి, సహకారం, చర్చలు, 'వసుధైవ కుటుంబకం' అనే ఆదర్శాలే భారత్ విదేశాంగ విధానానికి ప్రధాన స్తంభాలని రాష్ట్రపతి తెలిపారు. గ్లోబల్ సౌత్ దేశాలలో భారత్ నాయకత్వ పాత్ర పోషిస్తోందని, UNITED NATIONS వంటి బహుపాక్షిక సంస్థల్లో ప్రపంచ సమాజానికి సరైన ప్రాతినిధ్యం లభించేలా భారత్ కృషి చేస్తోందని ఆమె చెప్పారు. ఉగ్రవాదంపై చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్' భారత సాయుధ దళాల ఖచ్చితమైన సామర్థ్యాన్ని నిరూపించిందన్నారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతు ఇచ్చేవారికి ఇది స్పష్టమైన హెచ్చరిక అని పేర్కొన్నారు. ఉగ్రవాదానికి ఆశ్రయమిచ్చే దేశంతో సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం దేశ ప్రయోజనాల దృష్ట్యా, ముఖ్యంగా రైతుల కోసం తీసుకున్న నిశ్చయాత్మకమైన అడుగు అని స్పష్టం చేశారు. అనేక దశాబ్దాలుగా తీవ్ర సవాలుగా మారిన నక్సలిజాన్ని అంతం చేసి దేశాన్ని నక్సల్ రహితంగా మార్చడం ఒక గొప్ప విజయమని , గతంలో నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో ఈనాడు కొత్త ఉత్సాహం నిండిందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును పరిరక్షించేందుకు ప్రభుత్వం పోటీ పరీక్షల వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు చేపడుతోందని , పరీక్షల్లో అక్రమాలను పూర్తిగా అరికట్టి పారదర్శకతను పెంచుతోందని వివరించారు. దేశంలో 25 కోట్లకు పైగా ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని, 'జన్ ధన్ యోజన' కింద 59 కోట్ల మంది బ్యాంకు ఖాతాలు తెరవగా, అందులో 32 కోట్లకు పైగా మహిళల ఖాతాలే ఉన్నాయని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. 80 కోట్లకు పైగా ప్రజలకు ఉచిత రేషన్ , 'ఆయుష్మాన్ భారత్' కింద 60 కోట్ల

మందికి ఏటా 5 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పించామని వెల్లడించారు. ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యుత్తమ డిజిటల్ మౌలిక సదుపాయాలను భారత్ అభివృద్ధి చేసిందని , ప్రపంచంలోని రియల్ టైమ్ డిజిటల్ లావాదేవీలలో సగానికి పైగా భారత్‌లోనే జరుగుతున్నాయని చెప్పారు.

**BYTE .. DIGITAL**

'ఏక్ పేడ్ మా కే నామ్ ', 'LiFE' వంటి కార్యక్రమాల ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. పండిట్ రఘునాథ్ ముర్ము రాసిన పాటను ఉటంకిస్తూ ప్రకృతిని , మానవ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. డ్రోన్ దీదీల నుంచి వైమానిక దళంలోని ఫైటర్ కంబాట్ లీడర్ల వరకు అన్ని రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతోందని రాష్ట్రపతి ఆనందం వ్యక్తం చేశారు. గ్లాస్గో కామన్వెల్త్ క్రీడల్లో భారత్ సాధించిన 13 స్వర్ణ పతకాలలో 8 పతకాలు మహిళలే సాధించారని కొనియాడారు. 10 కోట్లకు పైగా మహిళలు స్వయం సహాయక బృందాల్లో సభ్యులుగా ఉన్నారని, 3 కోట్ల 'లఖ్‌పతి దీదీ'ల లక్ష్యం పూర్తయి మరో 3 కోట్ల కొత్త లఖ్‌పతి దీదీల దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. లోక్‌సభ , శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే 'నారీ శక్తి వందన్ అధినియమ్-2023' ప్రజాస్వామ్యాన్ని మరింత సమీకృతం చేస్తుందన్నారు. దేశ జనాభాలో 65 శాతం మంది 35 ఏళ్లలోపు వారేనని , వారి భాగస్వామ్యంతో దేశంలో బలమైన స్టార్టప్ ఈకోసిస్టమ్ తయారైందని పేర్కొన్నారు. ఖేలో ఇండియా ద్వారా క్రీడా రంగానికి ప్రభుత్వం అపూర్వమైన పెట్టుబడులు పెడుతోందని , అంతర్జాతీయ స్థాయిలో మన క్రీడాకారుల ప్రతిభ మెరుగైందని చెప్పారు. ప్రతి భారతీయుడి అభివృద్ధి, సంక్షేమం వికసిత్ భారత్ నిర్మాణంలోని అసలైన ముఖ్య ఉద్దేశ్యాలని , దేశ మంటే మట్టి కాదోయ్ దేశ మంటే మనుషులోయ్ అనే ప్రసిద్ధ గేయం నిర్వచించిందని రాష్ట్రపతి కవి గురజాడ అప్పారావుని ఉటంకిస్తూ తన ప్రసంగంలో పేర్కొనడం విశేషం.

**NSD**

**80TH INDEPENDENCE DAY:**

80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలను రేపు దేశం అత్యంత వైభవంగా జరుపుకోనుంది. ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట వేదికగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ వేడుకలకు నాయకత్వం వహిస్తారు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కు చెందిన రెండు MI-17 హెలికాప్టర్లు ఎర్రకోట ప్రాంగణంపై పూలవాన కురిపిస్తాయి. జాతీయ జెండా ఆవిష్కరణ సమయానికి సరిగ్గా 21 తుపాకుల సెల్యూట్ సమర్పిస్తారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోట బురుజులపై నుంచి జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తారు. జాతీయ గేయం 'వందేమాతరం' 150 సంవత్సరాల ఘనమైన వారసత్వాన్ని పురస్కరించుకుని , ఎర్రకోట వేడుకల్లో మొదటిసారిగా వందేమాతరాన్ని ఆలపిస్తారు.

**NSD**

**PARTITION DAY:**

ఈ రోజు విభజన విషాద స్మృతి దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విభజన సమయాలలో ప్రాణాలు కోల్పోయిన వారికి , అన్యాయాలను ఎదుర్కొని పోరాడిన వారికి నివాళులర్పించారు. ప్రధాన మంత్రి సోషల్ మీడియాలో స్పందిస్తూ.. దేశ విభజన అనేది ఎన్నో జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేసిన విషాదకర ఘట్టమని పేర్కొన్నారు. ఎన్నో కుటుంబాలు తమ నివాసాలను , ఆత్మీయులను కోల్పోయి అపారమైన బాధను అనుభవించాయని ప్రధానమంత్రి గుర్తు చేసుకున్నారు. దేశంలో సౌభ్రాతృత్వాన్ని, ఐక్యతను పెంపొందించుకోవడానికి , 'వికసిత్ భారత్ ' సాధన దిశగా అంతా కలిసికట్టుగా కృషి చేయడానికి ఈరోజు అందరిలో స్ఫూర్తిని నింపాలని ఆయన ఆకాంక్షించారు.

**NSD**

**VP - TAMIL NADU:**

ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈ ఆదివారం నుంచి రెండు రోజుల పాటు తమిళనాడులో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన చెన్నై , చెంగల్పట్టు, తిరువారూర్, తంజావూరు జిల్లాలలో జరిగే పలు విద్యా , స్మారక, సాహిత్య కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆదివారం చెంగల్పట్టులోని SRM ఇన్‌స్టిట్యూట్ 22వ స్నాతకోత్సవానికి హాజరవుతారు. చెన్నైలో మాజీ

గవర్నర్ దివంగత లా. గణేషన్ వర్ధంతి కార్యక్రమంలో , 'ఈకోస్ ఆఫ్ ఎ నేషనలిస్ట్ మైండ్ ' పుస్తకావిష్కరణలో ఆయన పాల్గొంటారు.

**NSD**

**SC-DEFAMATION-RAHUL:**

హిందూత్వ సిద్ధాంతకర్త వి.డి. సవర్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై నమోదైన క్రిమినల్ నష్టపరిహారం కేసును సుప్రీంకోర్టు ఈరోజు కొట్టివేసింది. రాహుల్ గాంధీని ప్రాసిక్యూట్ చేయడానికి చట్టప్రకారం అవసరమైన ముందస్తు అనుమతిని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఇవ్వనందున ఈ కేసు విచారణ ముందడుగు వేయలేదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ షీల్ నాగులతో కూడిన ధర్మాసనం ఈ కేసుకు అవసరమైన చట్టబద్ధమైన ముందస్తు అనుమతి కొరవడిందని పేర్కొంటూ రాహుల్ గాంధీ పిటిషన్‌ను అనుమతించింది.

**NSD**

**GIRIRAJ SINGH-MEETING:**

కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ఈరోజు న్యూఢిల్లీలో ఒక ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహించారు. టెక్స్ టైల్ రంగానికి నూతన ఉత్తేజాన్ని అందించడం , అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ పోటీతత్వాన్ని పెంపొందించడం, ప్రపంచ వేదికపై భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేయడంపై ఈ సమావేశంలో చర్చించారు. ఉపాధి కల్పన , పెట్టుబడులు, ఎగుమతులు, వినూత్న సాంకేతికతలు , ఆవిష్కరణలు, సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించడం ద్వారా జౌళి రంగాన్ని వేగవంతంగా ముందుకు తీసుకెళ్లే మార్గాలపై ఈ సమావేశంలో చర్చించినట్లు మంత్రి ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో వెల్లడించారు.

**NSD**

**DAY UTTARAKHAND TUNNEL ACCIDENT:**

ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లా పీపల్‌కోటి వద్ద జలవిద్యుత్ ప్రాజెక్టు టన్నెల్‌లో జరిగిన ఘోర ప్రమాదంపై ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. ఆయన నేరుగా టన్నెల్‌లోకి వెళ్లి సహాయక , రక్షణ చర్యలను సమీక్షించారు. టన్నెల్‌లో చిక్కుకున్న

కార్మికులను సురక్షితంగా బయటకు తీయడమే ప్రథమ ప్రాధాన్యమని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా ఆసుపత్రిని సందర్శించి గాయపడిన వారిని పరామర్శించారు.

**NSD**

**PARAS EP-I 14/08/2026**

**PRESIDENT - ADDRESS TO NATION**

President Droupadi Murmu has said that Indian Economy is moving ahead as the fastest growing major economy despite warfare and instability prevailing in several parts of the world. Addressing the nation on the eve of the 80th Independence Day this evening, the President highlighted that according to economic projections, the growth rate of the Indian economy is expected to be more than twice the average global growth rate. She added that 'Atmanirbhar Bharat Abhiyan' has further strengthened the foundation of country's economic progress and national security. The President highlighted that India has achieved some of the Sustainable Development Goals 2030, ahead of schedule.

**(Byte- President)**

President Droupadi Murmu also noted that national interest is the foundation of India's foreign policy and peace, cooperation, dialogue, and the ideal of Vasudhaiva Kutumbakam are the pillars of its foreign policy. She said, India has entered into Free Trade Agreements with many countries to enhance economic cooperation and strengthen mutual relations. The President said that India is playing a leading role among the countries of the Global South and the country has grown in stature on the global stage. President Murmu said, India believes in a rules-based international order, and her endeavour is to ensure that the global community receives appropriate representation in the United Nations and other multilateral organisations. She said, this endeavour has been getting strong support from many countries.

**(Byte- President)**

On Operation Sindoor, President Droupadi Murmu said that the historic operation against terrorism demonstrated the capability of the Indian Armed Forces to act with precision. She said, the Operation sent a clear and firm message to terrorists and those who support them that no matter where they hide, they will have to face the consequences of their actions. She said, the suspension of the Indus Waters Treaty with the country that harbours terrorism is a decisive step in the interest of the nation, especially the farmers.

**(Byte- President)**

President Droupadi Murmu highlighted that making the country Naxal-free is a major achievement, as for decades, Naxalism posed a serious challenge to the nation. She said, today, the areas once affected by Naxalism are filled with enthusiasm.

**(Byte- President)**

In her address, the President said that students are the architects of India's future and everyone must contribute to safeguard their future. As Public examinations become gateways to the opportunities for the students, she emphasised that the Government is undertaking comprehensive steps to reform these examinations. The objectives of these reforms are to completely curb the use of unfair means in public examinations, make the examination system more transparent, more secure, and more trustworthy for the youth.

**(Byte- President)**

President Droupadi Murmu also highlighted that equality of status and of opportunity, along with the dignity of the individual, are among the cherished ideals of the Constitution. She said, today, people from ordinary backgrounds are making extraordinary contributions in many fields.

**(Byte- President)**

In her address, the President also threw light on the upliftment of the deprived sections of society, saying that more than 25 crore people have been lifted out of poverty. She mentioned that under 'Pradhan Mantri Jan Dhan Yojana', the world's largest programme of financial inclusion, nearly 59 crore account holders have joined the banking system and, out of these, more than 32 crore account holders are women. She also said that food security has been ensured for more than 80 crore people by providing them free rations and under 'Ayushman Bharat Pradhan Mantri Jan Arogya Yojana', free healthcare coverage of up to five lakh rupees per year has been provided to 60 crore people. She also said that Kisan Samman Nidhi and Kisan Credit Cards have provided support to farmers engaged in activities such as farming, dairy, poultry, fisheries and beekeeping.

**(Byte- President)**

Speaking about the country's digital infrastructure, President Droupadi Murmu said that India has developed the world's largest and best digital infrastructure and more than half of the world's real-time digital transactions take place in India. She said, together, the people of India and the Government have presented an example of digital revolution to the global community. The President said, by using technology, the Government has

provided benefits of welfare schemes to the people in a transparent manner.

**(Byte- President)**

The President also reminded that future generations have as much right over natural resources as the present generations. She emphasised to ensure that none of our actions result in the slightest encroachment upon the exercise of this right by future generations. The President also quoted a song, written by Pandit Raghunath Murmu carrying the message that all people must remain committed to preserving nature and human values. She said, a lush green tree symbolizes the moral ideals and wellbeing of human society. She said, in the spirit of campaigns such as 'Ek Ped Maa Ke Naam' and 'Lifestyle for Environment' or LiFE, everyone should make efforts to protect the environment.

**(Byte- President)**

President Droupadi Murmu also expressed her happiness over the exceptional performance of girls in the field of education. She said, women's participation is increasing across diverse sectors, from the Drone Didi who contributes to enhancing agricultural productivity, to the Fighter Combat Leader in the Air Force. She also highlighted that in the recently concluded Commonwealth Games in Glasgow, women have won 8 out of India's total tally of 13 gold medals. She said, the country's women are increasingly achieving economic self-reliance and more than 10 crore women are members of Self Help Groups. She said, the target of creating three crore Lakhpati Didis has been achieved, and now the country is moving towards the goal of creating three crore new Lakhpati Didis. She also said that 'Nari Shakti Vandan Adhiniyam' has been enacted in 2023 with the purpose of reserving 33 per cent representation for women in the Lok Sabha and Legislative Assemblies. She said, achieving the objectives of this Act will enhance women's role in leadership and make our democracy more inclusive.

**(Byte- President)**

Speaking about the country's young population, the President said, 65 per cent of the country's population is below the age of 35, which most valuable asset. She said, many of our youth are embracing the culture of job creation as they pursue the path of self-employment. She said, the participation of young entrepreneurs has led to the creation of a strong start-up ecosystem in the country.

Speaking about sports promotion, President Murmu said, sports are being adopted as a medium for promoting the development of the youth and for nation-building. She said, under the Khelo India program, the sports

ecosystem is being developed across the country, from the grassroots to the national level. She highlighted that the Government is making unprecedented investments to promote sports. The President highlighted that in international sports tournaments, there has been a remarkable leap in the performance and achievements of sportspersons.

The President also said that twelve forts built to safeguard national pride, associated with the Maratha military tradition, were included in the UNESCO World Heritage List last year and, this year, Sarnath, the site of Bhagwan Buddha's first sermon, has been included in the UNESCO World Heritage List.

President Murmu said, India is moving ahead towards building Viksit Bharat by the centenary year of Independence in 2047. She said, guided by the spirit of Antyodaya, it is the resolve of the country to ensure that the fruits of development reach every individual. The President said, embracing the rich heritage and the ideals of the freedom movement, the nation is marching ahead on the path of modern development. She said, the Ved-Vakya, ‘Vayam Rashtre Jagriyam,’ inspires the countrymen to always remain ready to serve the nation.

**<><>ANAND/ANKIT/ANUPAM/1905**

**PARAS EP-I 14.08.2026**

**VP - TAMIL NADU**

Vice-President C P Radhakrishnan will be on a two-day visit to Tamil Nadu from Sunday. During the visit, the Vice-President will participate in a series of academic, commemorative and literary events in Chennai, Chengalpattu, Thiruvarur and Thanjavur. On Sunday, Mr. Radhakrishnan will attend the 22nd Convocation of the SRM Institute of Science and Technology in Chengalpattu. He will also attend the first death anniversary function of former Governor of Nagaland, Manipur and West Bengal, La Ganesan, in Chennai. Later, the Vice-President will attend the release of the book titled ‘Echoes of a Nationalist Mind’, in Chennai. The book is based on the thoughts and writings of the founder of Hindu Munnani, late K. Ramagopalan.

On Monday, the Vice-President will attend the 11th Convocation of the Central University of Tamil Nadu in Thiruvarur. He will thereafter participate in the Ruby and Silver Jubilee Valedictory Celebrations of SASTRA Deemed University at Thanjavur.

**<><><> VISHNU/1615 HRS**

**PARAS EP-I 14-08-2026**

**GIRIRAJ SINGH-MEETING**

Union Textiles Minister Giriraj Singh today chaired a meeting in New Delhi to discuss important topics related to the overall development of the textile sector, enhancing competitiveness, and further strengthening India's position on the global stage. In a social media post, Mr Singh said that the during the meeting he deliberated on ways to infuse new momentum into the textile sector's development journey, along with promoting innovation, technology, sustainable development, exports, investment, and employment.

**PRIYA/1622 HRS**

**NEELAM DP-I 14.08.2026**

**SC-DEFAMATION-RAHUL**

The Supreme Court today quashed the criminal defamation proceedings initiated against Lok Sabha Leader of Opposition Rahul Gandhi over his remarks on Hindutva ideologue V.D. Savarkar. The apex court held that the prosecution could not proceed as the Uttar Pradesh government had not given the requisite sanction to go ahead. A Bench comprising Justices Dipankar Datta and Sheel Nagu allowed his plea after noting that the criminal case lacked the particular sanction required under the law to prosecute Gandhi in the case.

**APRAJITA/IANS/1349**

**NEELAM :: MADHVI DP-I 14.08.2026**

**DAY UTTARAKHAND TUNNEL ACCIDENT**

Uttarakhand Chief Minister Pushkar Singh Dhami today reached the site of the tunnel accident in the Peepalkoti area of Chamoli district and reviewed the ongoing relief and rescue operations. He entered the tunnel and took stock of the ongoing relief and rescue operations. The Chief Minister directed the authorities to accord top priority to safely evacuating the remaining trapped workers and to expedite the rescue operation. He also visited the district hospital and enquired about the well-being of the injured.

**Byte - Pushkar Singh Dhami**

Vice President C P Radhakrishnan today expressed grief over the tragic death of lives in the tunnel collapse at a hydroelectric project site in Chamoli,

Uttarakhand. In a social media post, Mr. Radhakrishnan conveyed his condolences to the bereaved families in this hour of grief. The Vice President also prayed for the speedy recovery of the injured and a safe rescue of those still trapped underneath the debris.

**<><>ABHINAV/DIPENDRA/1524 HRS**